ChimataMusic.com
Patha Patala Parnasala

# అదిగో నవలోకం... వెలసే మనకోసం

చిత్రం: వీరాభిమన్యు (1965)

పాడినవారు: ఘంటసాల, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

అదిగో నవలోకం.. వెలసే మనకోసం

అహహ.. హాహా...హా.. హా

ఒహొ‌ాహొ.. ఒహొ.. ఒహొ.. హో

అదిగో నవలోకం.. వెలసే మనకోసం

అదిగో నవలోకం.. వెలసే మనకోసం

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నీలి నీలి మేఘాల లీనమై

ప్రియా.. నీవు నేను తొలిప్రేమకు ప్రాణమై

నీలి నీలి మేఘాల లీనమై

ప్రియా.. నీవు నేను తొలిప్రేమకు ప్రాణమై

దూర దూర తీరాలకు సాగుదాం

సాగి దోరవలపు సీమలో ఆగుదాం

దూర దూర తీరాలకు సాగుదాం

సాగి దోరవలపు సీమలో ఆగుదాం

ఎచట సుఖముందో..

ఎచట సుధగలదో..

అచటె మనముందామా...ఆఆ..ఆఆ..ఆఆ..ఆఆ

చరణం 2:

పారిజాత సుమదళాల పానుపు

మనకు పరచినాడు చెరకువింటి వేలుపు

పారిజాత సుమదళాల పానుపు

మనకు పరచినాడు చెరకువింటి వేలుపు

ఫలించె కోటి మురిపాలు.. ముద్దులు

మన ప్రణయానికి లేవు సుమా హద్దులు

ఫలించె కోటి మురిపాలు.. ముద్దులు

మన ప్రణయానికి లేవు సుమా హద్దులు

ChimataMusic.com
Patha Patala Parnasala

ఎచట హృదయాలు..

ఎపుడూ విడిపోవో..

అచటె మనముందామా..ఆఆ..ఆఆ..ఆఆ..ఆఆ

అదిగో నవలోకం.. వెలసే మనకోసం